నిబద్ధతతో పని చేస్తే గుర్తింపు

ప్రభాకర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ జేఏసీ బృందం, ట్రస్మా ప్రతినిధులు

తాండూర్, నవంబర్ 6 : విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో మల్లేశం పేర్కొన్నారు. స్థానిక సురభీ గోధాక్షేత్ర ఫంక్షన్ హాలులో బుధవారం బదిలీపై వెళ్లిన ఎంఈవో వాసాల ప్రభాకర్‌కు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వాసాల ప్రభాకర్‌తో పాటు, మండలం నుంచి ఇటీవల బదిలీ, ఉద్యోగోన్నతులపై వెళ్లిన ఉపాధ్యాయులను కూడా ఘనంగా సత్కరించారు. నాయకులు సాలిగామ బానయ్య, సిరంగి శంకర్, మాసాడి శ్రీదేవి, మొగిలి శంకర్, ఎండీ ఈసా, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురభి శరత్ కుమార్, ఉపాధ్యాయ జేఈసీ బాధ్యులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు



పోటీల సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

దండేపల్లి, నవంబర్ 6 : ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో దండేపల్లి మండలం తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం వాలీబాల్ జిల్లాస్థాయి బాల, బాలికల (అండర్-14) ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంఈవో దుర్గం చిన్నయ్య హాజరై, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణిరాజా, టోర్నీ కన్వీనర్, హెచ్‌ఎం సిరంగి సుదర్శన్, పీడీ రోజివరకుమారి, నాయకులు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, పీడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మందమర్రి అభివృద్ధికి కృషి

మందమర్రి, నవంబర్ 6 : మందమర్రి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 6,7,10 వార్డుల్లో గల నార్లాపూర్, ఊరు రామకృష్ణాపూర్, మూడోజోన్ ఏరియాలలో పర్యటించారు. ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఊరు రామకృష్ణాపూర్ గ్రామాభివృద్ధి కమిటీకి వంట పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు, ఏఈ అచ్యుత్, నాయకులు సోతుకు సుదర్శన్, మంద తిరుమల్ రెడ్డి, రామస్వామి, పుల్లూరి లక్ష్మణ్, రాచర్ల గణేశ్, పైడిమల్ల నర్సింగ్, పాషా, తుంగపిండి ఉపేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మందమరి రూరల్, నవంబర్ 6 : మందమర్రి మండల పరిధిలోని ప్రాణహిత కాలనీ, పాలవాగు ఒడ్డున ఏర్పాటు చేసిన లెదర్ ఫ్యాక్టరీ(తోళ్ల పరిశ్రమ)ని ఎమ్మెల్యే సందర్శించారు. ఫ్యాక్టరీ కోసం కేటాయించిన భూమిలో సింగరేణి ఆధ్వర్యంలో సింగరేణి సోలార్ ప్లాంట్ కోసం తీసిన రోడ్డును పరిశీలించారు.

పొరపాట్లకు తావులేకుండా సర్వే చేయాలి

కాగజ్‌నగర్ : కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కాగజ్‌నగర్, నవంబర్ 6: ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా, పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారి సిబ్బందికి సూచించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ కాలనీలో బుధవారం కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, మున్సిపల్ కమిషనర్ అంజయ్యతో కలిసి పరిశీలించారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్‌ల ప్రకారం ఇండ్లను సందర్శించి, కుటుంబ సభ్యుల వివరాలను నిర్దిష్ట నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, నవంబర్ 6 : వాంకిడి మండల కేంద్రంలో చేపట్టిన సర్వేను తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీవో ఖాజా అజీదుద్దీన్, ఎంఈవో శివచరణ్ కుమార్‌తో కలిసి మండల ప్రత్యేకాధికారి రాథోడ్ బిక్కు పరిశీలించారు. అనంతరం మండలంలోని బంబార గిరిజన ఆశ్రమోన్నత బాలుర పాఠశాలను సందర్శించి, వివరాలు తెలుసుకున్నారు. కార్యదర్శి శివకుమార్, హాస్టల్ వార్డెన్ తదితరులున్నారు.

బెజ్జూర్, నవంబర్ 6 : మండల కేంద్రంలో తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో గౌరీ శంకర్‌తో కలిసి మండల ప్రత్యేక అధికారి నదీం సర్వేను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

దహెగాం, నవంబర్ 6 : దహెగాం మండలంలోని ఐనం గ్రామంలో తహసీల్దార్ కవిత సర్వేను పరిశీలించారు. తదుపరి కుటుంబ సభ్యులతో కలిసి వివరాలను సేకరించి, పూర్తి వివరాలను సర్వే చేయనున్నట్లు తెలిపారు.

కెరమెరి, నవంబర్ 6 : మోడీ, ఝరి గ్రామాల్లో సర్వే ప్రక్రియను మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ పరిశీలించారు. తహసీల్దార్ దత్తు ప్రసాదరావు, ఎంపీడీవో మహ్మద్ అమ్జద్‌పాషా, డిప్యూటీ తహసీల్దార్ గోడం సంతోష్ కుమార్, ఎంఈవో ప్రకాశ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెబ్బెన, నవంబర్ 6 : రెబ్బెన మండల కేంద్రంలో సర్వే ప్రక్రియను తహసీల్దార్ రామ్మోహన్‌రావు పరిశీలించారు. గోలేటి లో ఎంపీడీవో శంకరమ్మ, కొమురవెల్లిలో ఎంపీవో వాసుదేవ్ పాల్గొన్నారు.

మొదటి సర్వే విఫలం..

లక్షెట్టిపేట, నవంబర్ 6 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సర్వే మొదటి రోజు సోమవారం మండలంలో విఫలమైంది. పాఠశాలలు, అంగన్‌వాడీ టీచర్లు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కుల గణన సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కానీ, ప్రభుత్వం నుంచి అందుకు సంబంధించిన స్టేషనరీ అధికారులకు అందకపోవడంతో సర్వే ముందుకు సాగలేదు. ఈ విషయంపై ఎంపీడీవో సరోజను వివరణ కోరగా, సర్వే చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన మాట వాస్తవమేనని, కానీ స్టేషనరీ ఇంకా కార్యాలయానికి రాలేదని తెలిపారు. సర్వే చేసే సిబ్బందికి ఇవ్వలేదని, అందుకే సర్వే చేయలేకపోయామని పేర్కొన్నారు. అవి రాగానే యథావిధిగా ఇంటింటికి తిరుగుతూ సర్వే చేయనున్నట్లు వివరించారు.

సీఐఎస్ఎఫ్ సౌత్‌జోన్-2 డీఐజీ పర్యటన

శ్రీరాంపూర్, నవంబర్ 6 : ఎంకే 4 వద్ద సింగరేణి మెయిన్ ఎక్స్‌ప్లోజివ్ నిల్వ కేంద్రం(మ్యాగ్జిన్)ను బుధవారం సీఐఎస్ఎఫ్ సౌత్‌జోన్-2 డీఐజీ అపరాజిత, కమాండెంట్ యోగేశ్ పర్మార్, శ్రీరాంపూర్ జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా మ్యాగ్జిన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మ్యాగ్జిన్‌లో ఉన్న డిటోనేటర్స్ నిల్వలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు సెక్యూరిటీ సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అధికారులను అడిగి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎం అరవిందరావు, డిప్యూటీ కమాండెంట్లు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియాలో..

రెబ్బెన, నవంబర్ 6 : బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీఐఎస్ఎఫ్ పహారాలో నిర్వహిస్తున్న సింగరేణి ఎక్స్‌ప్లోజివ్ నిల్వ కేంద్రాన్ని సీఐఎస్ఎఫ్ డీఐజీ అపరాజిత సందర్శించినట్లు అధికారులు తెలిపారు. ఏరియాలోని గనులు, శాంతి భద్రతలపై జీఎం శ్రీనివాస్‌తో చర్చించారు. సీఐఎస్ఎఫ్ వసతి, సౌకర్యాలు పరిశీలించిన అనంతరం జీఎంతో కలిసి మొక్కలు నాటి, నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పీవో మచ్చగిరి నరేందర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఉమాకాంత్, డీజీఎం (స్టోర్స్) శ్రీనివాస్‌రావు, రెబ్బెన సీఐ బుద్ధే స్వామి, ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : ఎంకే 4 వద్ద మెయిన్ మ్యాగ్జిన్‌ను సందర్శిస్తున్న డీఐజీ అపరాజిత

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

చింతలమానేపల్లి, నవంబర్ 5 : రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు చింతలమానేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు దీపిక, శారద ఎంపికైనట్లు పీడీ హరీశ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో బుధవారం జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో 8 నుంచి 10వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు వివరించారు. విద్యార్థులు, పీడీని ఎంఈఓ జయరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

కబడ్డీ పోటీలకు..

తాండూర్, నవంబర్ 6 : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అచ్చలాపూర్ జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి రాజ్‌కుమార్ ఎంపికైనట్లు పీడీ ఏ సాంబమూర్తి తెలిపారు. ఆదిలాబాద్‌లో మంగళవారం ఎస్‌జీఎఫ్ జోనల్‌స్థాయి బాలుర (అండర్-14) కబడ్డీ పోటీల్లో జిల్లా తరుపున ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్‌లో జరుగబోయే కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రావు, శ్రీనివాస్, సుధాకర్, శ్రీనివాస్ గౌడ్, హరిప్రసాద్, భాస్కర్, రవి, కే శ్రీనివాస్, అంజిరెడ్డి, డీ శ్రీనివాస్, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఫణిరాజా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిలుకమ్మ అభినందించారు.

కౌటాల, నవంబర్ 6 : ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు కౌటాల జడ్పీఎస్ఎస్ 9వ తరగతి విద్యార్థి బన్నీత్ ఎంపికైనట్లు హెచ్ఎం నారాయణసింగ్ తెలిపారు. ఆదిలాబాద్‌లో జరిగిన జోనల్‌స్థాయి అండర్-17 పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. యాదాద్రిలో పోటీల్లో పాల్గొననుండగా, పీడీ హరికృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

రెబ్బెన, నవంబర్ 6 : రాష్ట్రస్థాయి కబడ్డీ (అండర్-14) పోటీలకు రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 9వ తరగతి విద్యార్థిని సంకీర్తన ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ దీప్తి, పీఈటీలు స్వరూప, రజిత అభినందించారు.

ఖోఖో పోటీలకు..

వేమనపల్లి, నవంబర్ 6 : రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు నీల్వాయి జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని అల్వియా మహివీన్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు దాసరి మల్లేశ్ తెలిపారు. జోనల్‌స్థాయి పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. విద్యార్థిని డీఈవో యాదయ్య, సీఐ సుధాకర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్, ఎంఈవో శ్రీధర్‌రెడ్డి, హెచ్ఎం గిరిధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్ అభినందించారు.

ఎమ్మెల్యే ఎప్పుడొస్తరు.. చెక్కులెప్పడిస్తరు..?

- ఎంసీపీఐ(యూ) నాయకుల ఆగ్రహం

బెల్లంపల్లి, నవంబర్ 6 : 'ఎమ్మెల్యే గడ్డం వినోద్ బెల్లంపల్లికి ఎప్పుడొస్తరు..?, లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను ఎప్పుడు పంపిణీ చేస్తారని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ.. గద్దె నెలలుగా కల్యాణ లక్ష్మి చెక్కుల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. తహసీల్ కార్యాలయానికి 15 రోజుల క్రితమే చెక్కులు వచ్చాయని, అయినా పంచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు తహసీల్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కార్యక్రమం ఏర్పాటు చేసి, ఆయన చేతులమీదుగా పంపిణీ చేస్తామని సంబంధిత అధికారులు చెప్పడం బాధాకరమని మండిపడ్డారు. నాయకులు ఆరె పల్లి లక్ష్మి, దుర్గం లక్ష్మి, కాంపల్లి రాధ, కామర పద్మ, ఆరెపల్లి సతీశ్, రాజు, నిఖిల్, హర్షవర్ధన్ పాల్గొన్నారు.

మందుబాబులకు శిక్ష

మంచిర్యాల అర్బన్, నవంబర్ 6 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 27 మంది మందుబాబులకు వారంపాటు మాతా శిశు దవాఖానలో పరిశుభ్రత పనులు చేయాలని శిక్ష విధిస్తూ మొదటి అడిషనల్ సివిల్ జడ్జి ఉపనిశ్ధ్వి బుధవారం తీర్పునిచ్చారు. ఇటీవల తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు మొదటి అడిషనల్ సివిల్ జడ్జి.. మంచిర్యాల కాలేజ్‌రోడ్డులో గల మాతా శిశు దవాఖానలో వారం పాటు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరిసరాల పరిశుభ్రత పనులు చేయాలని పనిష్మెంట్‌లో భాగంగా కమ్యూనిటీ సర్వీస్ శిక్షను విధించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ సూచించారు.

మంగళ్‌యాన్‌పై అవగాహన

కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 6 : కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కాళాశాలలో బుధవారం విద్యార్థులకు ఇస్రో ప్రయోగించిన మంగళ్‌యాన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్లానిటరీ సైన్స్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ కుమార్ హాజరై, ఇస్రో ప్రయోగిస్తున్న వివిధ ఉపగ్రహాల గురించి ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ కర్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మధూకర్, డిగ్రీ కాళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు, డిగ్రీ కాళాశాల విద్యార్థులు, నవోధయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పట్టివేత

జైపూర్, నవంబర్ 6: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామం నుంచి బొలేరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇందారం వద్ద పట్టుకున్నారు. మహారాష్ట్రకు బియ్యం తరలిస్తున్నారన్న సమాచారం మేరకు సీఐ ఎం రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. పెద్దంపేట గ్రామానికి చెందిన పాస్తాము రాంచందర్ పరారీలో ఉండగా, రేవెల్లి ప్రశాంత్ పట్టుబడ్డాడు. బియ్యంతో పాటు, రెండు మొబైల్ ఫోన్లు, బొలేరో వాహనాన్ని జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల అర్బన్, నవంబర్ 6 : మంచిర్యాల నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. జిల్లా కేంద్రంలో ఐబీ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తుండగా ఆటోలో బియ్యాన్ని గుర్తించినట్లు, వెంటనే ఆటోను ఎన్టీఆర్ కాలనీకి చెందిన టీ దర్శన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎస్ఐ ముత్తె ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ చేపడుతున్నట్లు వారు చెప్పారు.

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు

బెల్లంపల్లి, నవంబర్ 6 : తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలగంగాధర తిలక్‌స్టేడియంలో బుధవారం మూడో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బేస్ బాల్ సబ్ జూనియర్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులాల రవికుమార్ హాజరయ్యారు. సాఫ్ట్‌బేస్ బాల్ జెండాను ఎగురవేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. మొత్తం 12 జిల్లాలకు చెందిన 130 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. గెలుపోటములు సహజమని, ఎంపిక కాని వారు క్రీడా స్ఫూర్తిగా తీసుకొని మరింత సాధన చేయాలని సూచించారు. ఎంపికైన జట్టు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలు కూడా బెల్లంపల్లి తిలక్‌స్టేడియంలోనే జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి గురువీందర్, త్రోబాల్ జిల్లా కార్యదర్శి యాదండ్ల బలరాం, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

గూడెంలో భక్తజన సందడి

దండేపల్లి, నవంబర్ 6 : కార్తీక మాసం సందర్భంగా దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో బుధవారం భక్తుల సందడి కనిపించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా కరీంనగర్, జగిత్యాల, పెద్దపెల్లి, వరంగల్, హైదరాబాద్ నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజామునే గోదావరిలో పుణ్య స్నానాలు చేసి, స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గుట్టపైన, గుట్ట కింద పలువురు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. గుట్టపైన ధ్వజస్తంబం, గుట్టకింద రావి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, నవంబర్ 6 : గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు చెల్లించాలని, సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, గంగారాం, నగేశ్, రమేశ్, పుష్పలత, శంకర్, శ్రీనివాస్, వసంత్, అనిల్, సంజీవ్, లక్ష్మి తదితరులున్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని..

బీసీ హాస్టళ్లలో పనిచేస్తున్న ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల 13 నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కార్మికులతో కలిసి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. నాయకులు చాంద్‌పాషా, బండారి తిరుపతి, జగజంపుల తిరుపతి, బీసీ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమురయ్య, అన్సార్, రామన్న, లక్ష్మి, శారద, పార్వతి, లలిత, పోశక్క, సరోజ, సుజాత తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED HELPERS

jobs Apply Now!

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME

★I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

రెబ్బెన, నవంబర్ 6 : సైబర్ నేరాలపై ఉద్యోగులు అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం శ్రీనివాస్ సూచించారు. గోలేటి జీఎం కార్యాలయం లో బుధవారం ఉద్యోగులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జీఎం మాట్లాడుతూ.. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నయని ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన సీఐ బుద్ధేస్వామి, ఎస్ఐ చంద్రశేఖర్, ఏరియా ఇంజినీర్ భీంరావుజాడే, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఉమాకాంత్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, సీనియర్ పీవో శ్రీనివాస్ ఉన్నారు.

సెపక్ తక్రా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా భాస్కర్

రెబ్బెన, నవంబర్ 6 : రాష్ట్ర సెపక్ తక్రా సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా కే భాస్కర్ ఎకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ ఆఫీసర్ నర సింహారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం క్లబ్‌లో జరిగిన ఎన్నికల్లో 2024-28 వరకు కాలపరిమతికి ఎకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్.. ఇప్పటి వరకు సుమారు 200 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో, 10 మంది అంతర్జాతీయస్థాయిలో పతకాలు సాధించేలా కృషిచేశారని వివరించారు. భాస్కర్‌ను సెపక్ తక్రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస రెడ్డి, ఒలింపిక్ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ నారాయణరెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎస్ తిరుపతి, షార్ప్ స్టార్ బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారిన వెంకటేశ్వర్లు, కోశాధికారి శంకర్, సింగరేణి పాఠశాల హెచ్ఎం రవితేజ అభినందించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కమిటీలు

తాండూర్, నవంబర్ 6 : రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారి సమీప గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి, చర్యలు తీసుకుంటున్నట్లు మంచిరాల డీసీపీ భాస్కర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్‌తో కలిసి తాండూర్ సర్కిల్ కార్యాలయం, మాదారం పోలీస్ స్టేషన్ పర్యవేక్షించారు. సర్కిల్ పరిధిలోని భీమిని, కన్నెపల్లి, నెన్నెల, మాదారం పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఇప్పటికే కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. వాటి ద్వారా రహదారి భద్రత గురించి వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధాన కూడళ్ల వద్ద వాహనాల తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మాదకద్రవ్యాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చేవారి ఫిర్యాదులను చట్ట పరిధిలో సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ కుమారస్వామి, మాదారం ఎస్ఐ సౌజ